మహనీయుల ఆశయాలు సాధించాలి

యాదమ్మ నగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్

జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్

ఉప్పల్ : అంబేద్కర్ సిద్ధాంతాలను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం రాఘవేంద్రనగర్‌లో జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దళిత సంఘాల జేఏసీ వ్యవస్థాపకుడు నల్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, మాకుల సంజన్న, దేవులపల్లి యాదగిరి, ఎమ్మార్పీఎస్ అంజి మాదిగ, ఆరెపోగు ప్రమోద్, వేముల మారయ్య, కే అశోక్, ఏళ్ల సంతోష్ ,రమేశ్ బొడ్డు శివ, బొజ్జ యాదగిరి పాల్గొన్నారు.

మల్లాపూర్ : జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మీర్‌పేట్, హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేశ్ గౌడ్, నవీన్‌గౌడ్, పూస రమేశ్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్,మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి పాల్గొన్నారు.

మల్కాజిగిరి : జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం వెంకటాపురం డివిజన్ యాదమ్మ నగర్‌లో జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్లు సబితా కిశోర్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు వెంకట్‌స్వామి, మధు, సుధాకర్, శివ, అనిల్ కిశోర్ , విజయ్ శేఖర్, సురేశ్, రాము రాజు నాయక్ పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్‌లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. నాయకులు మేకల రాముయాదవ్, రావులఅంజయ్య, జేఏసీ వెంకన్న, మాజీ కార్పొరేటర్లు ప్రియదర్శిని, ఎస్ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, కుట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డివిజన్ నాయకులు

నాగారంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

ఘట్‌కేసర్ : యంనంపేట్ చౌరస్తా వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



యంనంపేట చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకుడు నర్రి కాశయ్య

ఘనపూర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మహేశ్‌గౌడ్

పోచారం మున్సిపాలిటీ ప్రతాపసింగారంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

రామంతపూర్ : బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మల్లాపూర్ : మీర్‌పేట్, హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సునీత

బీఆర్ఎస్ అధినేతను కలిసిన ఎమ్మెల్యే

ఉప్పల్ : ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కృషి, ప్రజా సేవను పార్టీ అధినేత దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. సమస్యలపై పోరాటం చేయాలని అధినేత సూచించినట్లు పేర్కొన్నారు.

భాగస్వామ్యంతోనే అభివృద్ధి

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ శ్రీదేవి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వరరావు

పీర్జాదిగూడ : పన్ను వసూళ్లలో పురోగతి సాధించి రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్‌లలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటిస్థానం దక్కించుకున్నది. 2024 – 25 సంవత్సరం గాను రూ. 23.72 కోట్లకు గాను రూ. 20.90 కోట్లు వసూళ్లు చేశారు. మేడ్చల్ జిల్లాలోనే పన్నుల వసుల విషయంలో 88% కార్పొరేషన్లలో మొదటి స్థానం రాష్ట్రంలో పదోస్థానం దక్కించుకున్నది. నగరంలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో శనివారం మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి ఐఏఎస్ చేతుల మీదుగా పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వరరావు జ్ఞాపికను అందుకున్నారు. మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి నగర ప్రజలందరి భాగస్వామ్యంతోనే ఈ ఘనత దక్కిందని, సకాలంలో పనులు చెల్లించి ఆదర్శంగా నిలిపిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుదాఘాతంతో బాలికకు తీవ్రగాయాలు

మల్కాజిగిరి : విద్యుదాఘాతంతో బాలికకు తీవ్రగాయాలైన ఘటన మల్కాజిగిరి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. ఈస్ట్ ఆనంద్‌బాగ్ శ్రీకృష్ణ రెసిడెన్సీలోని నాల్గవ అంతస్తులో ఉంటున్న దుర్గాప్రసాద్ ప్రైవేట్‌గా పనిచేస్తుంటాడు. వీరి కూతురు హరిశ్రీ నాల్గవ తరగతి చదువుతున్నది. బాల్కనీలో బొమ్మతో ఆడుకుంటుండగా భవనం కింద పడింది. బొమ్మను తీసుకోవడానికి ప్రయత్నం చేయగా అక్కడున్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలు తగిలి తీవ్రగాయాలైనాయి. చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

శామీర్‌పేట : తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీసీతారామ స్వామి దేవస్థానంలో బ్రహోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం ప్రధానార్చకులు కందాళ సీతారామచార్యులు, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ కార్యక్రమాలు నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ.. బ్రహోత్సవాలు 2 నుంచి ప్రారంభమయ్యాయన్నారు. ఆదివారం తిరుకల్యాణ మహోత్సవం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఎల్లెంకి భారతి, నానిగళ్ల హరిగోపాల్, వలందాసు మురళీగౌడ్, గుడిసెని హరికృష్ణ, భీమిడి సంజీవరెడ్డి (కొండల్ రెడ్డి), తూంకుంట జగదీశ్ గౌడ్, దేవస్థానం అర్చకులు ఎక్స్ అఫీషియో మెంబర్ కందాళ సీతారామచార్యులు, దేవస్థానం మాజీ చైర్మన్ దాసరి గోపాల్ రెడ్డి, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు కట్ట శశిధర్ రెడ్డి, స్థానికులు పేండం యాదగిరి, రంగప్పగారి గోపి, పనగట్ల శ్రీనివాస్ రెడ్డి, భీమిడి బాల్ రెడ్డి, గుడిసేని సాయి కృష్ణ, వజ్జల శేశాంత్, కట్ట శ్రీకాంత్ రెడ్డి, మిర్యాలకర్ కిశోర్, పేండం సాయి మనీష్, భక్తులు పాల్గొన్నారు.

పోచారం : పోచారం మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో 6న సీతారాముల కల్యాణం నిర్వహించేందుకు గ్రామస్తులు, భక్తులు ఏర్పాట్లు చేశారు. అన్నోజిగూడ,ఇస్మాయిల్ ఖాన్‌గూడ, పోచారం,నారపల్లి, వెంకటాద్రి టౌన్‌షిప్, కొర్రెముల, యంనంపేట్,ప్రతాప సింగారం కాచివాని సింగారం ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కీసరలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం

నేడు పిచ్చుక గూళ్ల పంపిణీ

కాప్రా : ఈశ్వరి హైటెన్షన్ రోడ్, గణేశ్ మార్బుల్ వెనుక వీధిలో ఆదివారం ఉచితంగా పిచ్చుకగూళ్లు, పక్షుల నీటి తొట్టెలు, పక్షుల దాన పంపిణీ చేయనున్నట్లు ఔత్సాహిక పర్యావరణ వేత్త కృష్ణంరాజు తెలిపారు. పర్యావరణ అభిమానులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. వివరాలకు 99891 83004 లో సంప్రదించాలని కోరారు

'అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం'

మల్లాపూర్ : అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్, హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ మున్సిపల్ పార్కు సుందరీకరణ పనులు పూర్తికావడంతో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి, వీరభద్రరావు, బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేశ్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేశ్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

సుందరీకరణ పూర్తి చేసుకున్న పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్ : శ్రీనగర్ కాలనీలో రూ.33 లక్షల నిధులతో నిర్మించిన మొదటి అంతస్తు కమ్యూనిటీ హాల్‌ను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బందారు శ్రీవాణితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకట్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు బోసాని పవన్, జహంగీర్, కాలనీ అధ్యక్షుడు సంతోష్, ప్రధానకార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆయిల్ ట్యాంకర్ నుంచి పెట్రోల్ తస్కరిస్తున్న ముగ్గురు అరెస్ట్

పీర్జాదిగూడ, ఏప్రిల్ 5: అక్రమంగా ఆయిల్ ట్యాంకర్‌లో నుంచి పెట్రోల్ తస్కరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంగిచెర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆయిల్ ట్యాంకర్ ఓనర్ మల్లాపూర్‌కు చెందిన వెంకటయ్య రాఘవేంద్ర టాంకర్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. కాగా శనివారం సాయంత్రం చెంగిచెర్ల ఐఓసీఎల్ కంపెనీలో పెట్రోల్ లోడ్ చేసుకొని తిరిగి వెళుతూ మై విలాస్ సమీపంలో ట్యాంకర్ నిలిపివేసి మూతను తొలగించి అక్రమంగా అందులో నుంచి పెట్రోల్ తీస్తుండగా విశ్వసనీయ సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు ఆ ప్రాంతంలో దాడి చేసి ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు. 30 లీటర్ల పెట్రోల్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులను తెలిపారు.

మినీవ్యాన్ బోల్తా.. ఇద్దరికి తీవ్రగాయాలు

కీసర : ఔటర్‌రింగ్ రోడ్డు మీద మినీవ్యాన్ బోల్తా కొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన కీసర పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. కీసర పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. శనివారం మధ్యాహ్నం పెరుగు, పాల ప్యాకెట్ల లోడ్‌తో హయత్‌నగర్ నుంచి శామీర్‌పేట్ వైపు వస్తున్నది. కీసర వైపు వస్తున్న మినీ వ్యాన్ పాల ప్యాకేట్‌ల లోడ్‌తో అతివేగంగా వస్తుంది. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని యాద్గార్‌పల్లి ఔటర్‌రింగ్ రోడ్డు మీద వ్యాన్ టైర్ పేలీ బోల్తా కొట్టి ఒక్కసారిగా డీవైడర్‌ను ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ మహేశ్, వాహనంలో ఉన్న నూర్ ఆలంకు ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వారిని చికిత్స నిమిత్తం నగరంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన డ్రైవర్ రిమాండ్

ఘట్ కేసర్, ఏప్రిల్ 5: బీటెక్ విద్యార్థినిని లైంగికంగా వేధించి అసభ్యంగా ప్రవర్తించిన ఓ డ్రైవర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఇన్స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాలు.. ఘట్ కేసర్ పట్టణంలోని ఓ హాస్టల్ లో ఉంటూ స్థానికంగా ఉన్న కాలేజీలో బీటెక్ చదువుతున్న విద్యార్థిని తన స్నేహితుడితో మాట్లాడుతుండగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ లింగాపూర్‌నకు చెందిన డ్రైవర్ బర్ల సురేశ్ వీడియోలు, ఫొటోలు తీశాడు. తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని విద్యార్థినిని బెదిరించి బ్లాక్ మెయిల్ కు దిగాడు. విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించి సెక్సువల్‌గా కలవాలని బెదిరించాడు. దీంతో చేసేదిలేక ఘట్‌కేసర్ పోలీసులను ఆశ్రయించి పిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని పలు సెక్షన్ల తో నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళ అదృశ్యం

నేరేడ్‌మెట్ : మహిళ అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. డిఫెన్స్‌కాలనీలో నివాసం ఉంటున్న వెంపటి సుధాకర్ వెంపటి రాధ భార్యాభర్తలు. 4వ తేదీ రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దాంతో రాధ మనస్థాపం చెంది 5వ తేదీ తెల్లవారు జామున బయటికి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసిన వారిని అడిగినా ఆచూకీ లభించలేదు. శనివారం సుధాకర్ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
O.S.No. 193 of 2022
Between:
Nimma Mahipal Reddy, S/o. N. Papi Reddy, Aged about 58 years, Occ: Business, R/o. H.No. 1-1-265/13A, Srinivasa Nagar Colony, Kapra, ECIL, Medchal-Malkajgiri District. ...Plaintiff
AND
P. Santhoshi & others. ...Defendant
To
1) Manne Vani, W/o. Manne Ananda Rao, Aged about 42 years, Occ: Housewife, R/o. H.No. 10-39/1, Raju Colony, Kukatpally, Tirumalagiri, Hyderabad-500 042.
2) Vaida Ramadevi, W/o. Vaida Srinivas, Aged about 47 years, Occ: Housewife, R/o. H.No. 8-43/21/2/B, Srinivasa Colony, Near Ayyappa Temple, Boduppal Village, Mediapally Mandal, Medchal-Malkajgiri District-500 039. ...Respondents
PUBLIC NOTICE
Take notice that the petitioner filed suit in O.S.No. 193/2022 for seeking specific performance of the suit agreement in respect of the suit property i.e., All that the Semi Finished Flat Nos. 102 and 103 in the 1st Floor of Sri Sai Sadan Apartments with plinth area 2200 Sft. (i.e., 1100 Sft. each) including common area and Car Parking area of 160 Sft. (i.e., 80 Sft. each) along with undivided share of land admeasuring 90 Sq.yards or 75.24 Sq.meters (i.e., 45 Sq.yards each out of land admeasuring 685 Sq.yards, 573 Sq.meters premises bearing No. 2-4-128/48/8 on Plot No. 48/B in Sy. No. 62, situated at Uppalkalan under GHMC Uppal Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District with the following boundaries: North: 40 Feet wide Road, South: Plot No. 48/A, East: Plot No. 47/B and West: Plot No. 47 boundaries for Semi-finished Flat Nos. 102 and 103 in First Floor, North: Open to Sky, South: Open to Sky, East: Open to Sky and West: Staircase & 7' wide Balcony in which you are impleaded Defendant No. 2 and 3 in O.S.No. 193 of 2022, I.A.No. 779 of 2024 in O.S.No. 193 of 2022 in which you are impleaded Respondent No. 2 and Respondent No. 3 are since you have been avoiding to receive the notice in the suit in I.A.No. 779 of 2024. The Hon'ble Court permitted the Plaintiff take out paper notice to you and accordingly, this notice is being given that I.A.No. 779 of 2024 in O.S.No. 193/2022 posted on 22-04-2025 at 10-30 AM for your appearance and written statement, are you do not appear on the said date, you would be set ex-parte and ex-parte order would be passed by the Hon'ble Court. Hence, this notice vith the permission of the Hon'ble Court in I.A.No. 779/2024.
J. KONDA REDDY, Advocate
15-4-90, Osmanshahi, Gowliguda, Hyderabad,
Cell No. 9441041913, 9381166141.

IN THE COURT OF HONOURABLE JUDGE OF FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DIST AT KUSHAIGUDA.
O.P.No. 1046 of 2024
Between:
D.Kalyan ...Petitioner
And
Smt. P.Sarayu ...Respondent
To,
Smt. P.Sarayu, D/o. (Late) P.Muralidhar, Aged: about 28 years, Religion: Hindu, Occupation: Pvt Employee, R/o. Plot No. 38, CCMB Colony, Boduppal, Ranga Reddy District, Telangana State.
Whereas the Petitioner has filed the above petition for Divorce against you, Take notice that the above case is posted to 25-04-2025 at 10-30 a.m., for your appearance, and make it convenient to appear in the above Hon'ble court, failing which the matter will be decided as per law.
//By Order//
M/s. JANARDHAN AKULA
P.ANANTHA LAKSHMI
Advocates
H.No. 14-113/301, Sri Tarani Nivas Kodandaram Nagar, P & T Colony, Dilsukhnagar, Hyderabad-60.
Ph. Nos. 9848270056, 9705587993.

IN THE COURT OF THE HONBLE PRL. SENIOR CIVIL JUDGE. MEDCHAL-MALKAJGIRI DISTRICT. AT : MEDCHAL
I.A.No. 186 of 2024
IN
O.S.No. 70 of 2016
Between:
Kanuganti Ramulu (Died) & Another ...Petitioners/Plaintiffs
AND
1. Kanuganti Ramesh & others ...Respondents/Defendants
2. K.Sharada & others ...Respondents/Proposed Defendants No. 47 to 52
NOTICE
To
1. M.Anitha, W/o. Late Pandu, Aged about 52 years, Occ: Housewife, R/o. 2-2/125/128, Sai Reddy Nagar, Alwal Mandal, Medchal-Malkajgiri District.
2. B.Hemalatha, W/o. Lingha Murthy, Aged about 47 years, Occ: Housewife, R/o. H.No. 1-7-39/51, Balaji Nagar, Srinivasa Nagar, Surya Nagar, Temple Alwal, Alwal Mandal, Medchal-Malkajgiri District. ...Respondent/Proposed Defendants No. 49 & 51
Please take notice that the above named Petitioners/Plaintiffs filed an application in I.A.No. 186 of 2024 in O.S.No. 70 of 2016, against the respondents/proposed Defedants No. 47 to 52 herein to implead in the above said suit proceedings and the above said application is posted on 11-04-2025 at 10.30 AM for your appearance and answer if any.
Therefore, I hereby requested you to appear in the above said application proceedings in I.A.No. 186 of 2024 in O.S.No. 70 of 2016 on the file of Hon'ble Prl. Senior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal either in person or through an advocate on 11-04-2025 at 10.30 A.M., otherwise the matter will be decided in your absence as per law.
// BY ORDER OF HON'BLE COURT //
Sd/- PUSHADAPU SUBBA RAO, Advocate
R/o. H.No. 5-270/02, Chandra Nagar, Chintal, Hyderabad-500 054, Ph: 9440346561.
Council for the Petitioners/Plaintiffs

IN THE COURT OF THE HONBLE PRL. SENIOR CIVIL JUDGE. MEDCHAL-MALKAJGIRI DISTRICT. AT : MEDCHAL
I.A.No. 187 of 2024
IN
O.S.No. 70 of 2016
Between:
Kanuganti Ramulu (Died) & Another ...Petitioners/Plaintiffs
AND
1. Kanuganti Ramesh & others ...Respondents/Defendants
2. K.Sharada & others ...Respondents/Proposed Defendants No. 47 to 52
NOTICE
To
1. M.Anitha, W/o. Late Pandu, Aged about 52 years, Occ: Housewife, R/o. 2-2/125/128, Sai Reddy Nagar, Alwal Mandal, Medchal-Malkajgiri District.
2. B.Hemalatha, W/o. Lingha Murthy, Aged about 47 years, Occ: Housewife, R/o. H.No. 1-7-39/51, Balaji Nagar, Srinivasa Nagar, Surya Nagar, Temple Alwal, Alwal Mandal, Medchal-Malkajgiri District. ...Respondent/Proposed Defendants No. 49 & 51
Please take notice that the above named Petitioners/Plaintiffs filed an application in I.A.No. 187 of 2024 in O.S.No. 70 of 2016, against the respondents/proposed Defedants No. 47 to 52 herein to implead in the above said suit proceedings and the above said application is posted on 11-04-2025 at 10.30 AM for your appearance and answer if any.
Therefore, I hereby requested you to appear in the above said application proceedings in I.A.No. 187 of 2024 in O.S.No. 70 of 2016 on the file of Hon'ble Prl. Senior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal either in person or through an advocate on 11-04-2025 at 10.30 A.M., otherwise the matter will be decided in your absence as per law.
// BY ORDER OF HON'BLE COURT //
Sd/- PUSHADAPU SUBBA RAO, Advocate
R/o. H.No. 5-270/02, Chandra Nagar, Chintal, Hyderabad-500 054, Ph: 9440346561.
Council for the Petitioners/Plaintiffs